REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 115 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 31-12-2023 | పేజీలు : 4

## ప్రకాశం బ్యారేజ్‌కు 2023లో ప్రపంచ స్థాయి గుర్తింపు



**విజయవాడ, డిసెంబర్ 30 :** దక్షిణ భారత దేశంలోని పలు కట్టడాలు, ప్రదేశాలు 2023 సంవత్సరంలో ప్రపంచ సాంస్కృతిక, వారసత్వ సంపదగా గుర్తింపు పొందాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ ఒకటి. ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజి (ఐసీఐడీ) ప్రకాశం బ్యారేజ్‌ను 2023లో ప్రపంచ వారసత్వ ఇరిగేషన్ నిర్మాణంగా ప్రకటించింది. విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఐసీఐడీ అధ్యక్షుడు వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్ (డబ్ల్యూహెచ్ఐఎస్) అవార్డును ఆంధ్రప్రదేశ్‌కు అందించారు. ఇప్పటివరకు భారతదేశానికి 14 డబ్ల్యూహెచ్ఐఎస్ అవార్డులు రాగా వీటిలో ఆంధ్రప్రదేశ్‌ను నాలుగు అవార్డులు వరించాయి.

## అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది జనసేన, టీడీపీ

4లో..




### అయోధ్య ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో మోదీ

**అయోధ్య, డిసెంబర్ 30 :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్ది రోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని.. ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "అయోధ్య విమానాశ్రయానికి.. త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10 లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్‌పోర్టును నిర్మించాం. రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్య ధామ్‌లో ఎక్కడ చూసినా రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్‌షిప్‌లు నిర్మిస్తున్నాం" అని వెల్లడించారు.

**ఆ రాత్రి దీపాలు వెలిగిద్దాం..**

అనంతరం వచ్చే నెల జరగబోయే రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మాట్లాడారు. "2024 జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హిందుస్థాన్ చరిత్రలో జనవరి 22 విశిష్ఠమైన రోజుగా నిలుస్తుంది. ఆ రాత్రి దేశంలోని ప్రతి ఇంటా రామ జ్యోతి వెలిగించాలి. ఒకప్పుడు రామ్ లల్లా టెంట్‌లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించాం. ఆయనతో పాటు దేశంలో 4 కోట్ల మందికి మేం పక్కాగృహాలు కట్టించాం" అని మోదీ తెలిపారు.

**జనవరి 23 నుంచి రండి..**

ఈ సందర్భంగా భక్తులకు ప్రధాని కీలక సూచన చేశారు. "జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని అందరూ కోరుకుంటారు. కానీ, అది అందరికీ సాధ్యపడదని మీకు తెలుసు. అందుకే, రద్దీ దృష్ట్యా జనవరి 22న భక్తులు అయోధ్యకు రావొద్దు. ఆ మరుసటి రోజు అంటే జనవరి 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు" అని మోదీ సూచించారు. భక్తులు ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధాని మోదీ తొలుత 15 కిలోమీటర్ల మేర మెగా రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. రెండు

మిగతా 3లో..

## ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం..

### ప్రధాని మోదీకి పవన్ లేఖ

**కాకినాడ, డిసెంబర్ 30 :** ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి ఆయన 5 పేజీల లేఖ రాశారు "వైకాపా పాలనలో భూసేకరణ పేరిట రూ.32,141 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారు. ఇళ్ల పట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోంది. సీబీఐ వంటి సంస్థలతో దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు తెలుస్తాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పూర్తిగా లబ్ధిదారులకు ఇవ్వలేదు. 6.68 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తయితే 86,984 మందికే ఇచ్చారు. ప్రభుత్వం తీరుతో మిగతా లబ్ధిదారులు విసుగుచెందారు" అని పవన్ తన లేఖలో పేర్కొన్నారు.

**మరోసారి మంచి మనసు చాటుకున్న పవన్ కల్యాణ్..**

**కార్యకర్తల ఫ్యామిలీకి రూ.55 లక్షల సాయం**

సహాయ కార్యక్రమాల్లో ముందుండే జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి తన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచారు. తాజాగా వేర్వేరు ప్రమాదాల్లో మరణించిన 11 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.55 లక్షల



ఆర్థిక సహాయాన్ని చేశారు. కుటుంబ సభ్యులకు ఆయా బీమా చెక్కులను పవన్ అందజేశారు. సాయం పొందిన వారు పవన్ ఆర్థిక సాయం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. మరికొంత మంది అయితే జనసేన అధినేత సాయం పట్ల భావోద్వేగానికి గురయ్యి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటలోను జనసేన పార్టీ అధికారిక ఖాతాల ద్వారా సోషల్ మీడియాలో పంచుకుంది. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ఆదుకుంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే ఏపీలో పంట నష్టాలతో ఆత్మహత్య చేసుకున్న 73 మంది రైతు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేశారు.

## హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోంది

**చిత్తూరు, డిసెంబర్ 30 :** వైసీపీ ప్రభుత్వం హక్కులను కాలరాస్తోందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శనివారం కుప్పం టౌన్‌లో చంద్ర బాబు రోడ్ షో నిర్వహించారు. రోడ్డు పొడవునా చంద్రబాబుకు పార్టీ శ్రేణులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారలతో స్వాగతాలు పలికారు. రోడ్ షో అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటీన్‌కు చేరుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం చంద్రబాబు చేశారు. అంగన్వాడీ శిబిరానికి వెళ్లి అంగన్వాడీల ఆందో ళనకు చంద్రబాబు మద్దతు పలికారు. కుప్పంలో అంగ న్వాడీల శిబిరానికి వెళ్లి చంద్రబాబు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... టీడీపీ అధి కారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అంగ న్వాడీలకు హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి



ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

**అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన చంద్రబాబు**

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవకర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు మూడో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి స్వయంగా

మిగతా 3లో..


## ఇదేనా మీ మానవత్వం..?

### సీఎం జగన్‌కు లోకేశ్ బహిరంగ లేఖ

**అమరావతి, డిసెంబర్ 30 :** తక్షణమే అగ్రిగోల్డ్ బాధితు లకు న్యాయం చేయాలంటూ సీఎం జగన్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బహిరంగ లేఖ రాశారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. "మానవత్వంతో పనిచేసే ప్రభుత్వం అని ప్రచారం చేసుకున్న మీ పాలనలో చనిపోయిన 600 మంది అగ్రిగోల్డ్ బాధితుల్లో ఏ ఒక్క కుటుంబానికైనా ఇస్తామన్న రూ.10లక్షల పరిహారం ఇచ్చారా? కనీసం పరామర్శించారా? ఇదేనా మీ మానవత్వం. జగన్ ప్రతి పక్ష నేతగా ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ విషయంలో తెదేపా ప్రభుత్వంపై, నాపై చేసిన ఆరోపణలు.. చిమ్మిన విషం ఇంకా మరిచిపోలేదు. నాటి సీఎం వైఎస్ పాలనలో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే స్కామ్ చేసింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ ఆస్తులు 21వేల ఎకరాలు అటాచ్ చేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితులకు న్యాయం చేశాం. అయినా, మాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ప్రతిపక్షనేతగా హామీలిచ్చి గద్దెనెక్కాక వైసీపీ చేసిన మోసంతో రోడ్డునపడిన అగ్రిగోల్డ్ బాధితులు యువగళం పాదయాత్రలో నన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు" అని లోకేశ్ లేఖలో పేర్కొన్నారు.



## జీవితం - వి "చిత్రం"



## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 31 డిసెంబర్ 2023,**
**తిథి : బహుళ చవితి (ఉ.11:58వ.కు),**
**నక్షత్రం : ఆశ్లేష (తె.05:43వ.కు)**
**బ్రహ్మముహూర్తం : తె 05:13 నుండి తె.06:01 వరకు,**
**రాహుకాలం : సా.04:26ల నుండి సా.05:49 వరకు,**
**యమగండం : మ.12:19ల నుండి మ.01:41 వరకు**
**వర్జ్యకాలం : రా.07:08, రా.09:09**

## ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ : 31 డిసెంబర్ 2023**
**ఫజర్ : తెల్లవారుజామున గం. 5:29**
**సూర్యోదయం : ఉదయం గం. 6:45**
**జొహార్ : మధ్యాహ్నం గం. 12:19**
**అసర్ : సాయంత్రం గం. 3:30**
**మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:53**
**ఇష : రాత్రి గం. 7:10**




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

# రైతుల పొలాల్లో ఎగరని డ్రోన్

- ఇచ్చిన హామీ మరచిన జగన్
- కేంద్రం రాయితీ అన్నా ముందుకురాని వైనం
- శిక్షణకే పరిమితమైన కీలక ప్రాజెక్టు



వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తామంటూ... సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతి సభలో చెప్పే మాటలకు చేతలకు పొంతన కుదరడం లేదు. వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయడం ద్వారా కూలీల సమస్య తీరడంతోపాటు రైతుల ఆదాయం పెరుగుతుంది. అయితే వ్యవసాయ యంత్రాల ధరలు లక్షల్లో ఉంటున్నాయి. వాటిని కొనుగోలు చేసే సామర్థ్యం రైతులకు ఉండటం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇచ్చి రైతులకు సగం ధరలకే యంత్రాలు పంపిణీ చేయడం అనేది నాలుగు దశాబ్దాలుగా జరుగుతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాయితీ యంత్రాల జాబితాలో డ్రోన్లను కూడా చేర్చింది. రాష్ట్రాల సహకారంతో డ్రోన్ ప్రాజెక్టు ద్వారా రాయితీలతో రైతులకు డ్రోన్లు అందించాల్సి ఉంది. అయితే ఏపీ సీఎం జగన్ రెడ్డి కేవలం హామీ ఇచ్చి వదిలేశారు. ఆయన హామీ ఇచ్చి ఒకటిన్నర సంవత్సరం గడచిపోయింది. అయినా ఒక్క డ్రోన్ కూడా ఇవ్వక పోవడం చూస్తుంటే వ్యవసాయం పండగ చేశారా? దండగ చేశారో అర్థం చేసుకోవచ్చు.

**మాటల గారడీ**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయరంగంలో మొట్టమొదటి సారిగా రైతు భరోసా కేంద్రాల్లోనే డ్రోన్లు తీసుకొచ్చేలా గొప్ప అడుగులు పడుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులే డ్రోన్ల ద్వారా వ్యవసాయం చేసే గొప్పరోజులు రాబోతున్నాయి. రైతు పక్షపాత ప్రభుత్వంగా, వ్యవసాయంపై అపారమైన ప్రేమ ఉన్న ప్రభుత్వంగా బాధ్యతతో, రైతుల మీద మమకారంతో ఇది చేస్తున్నామంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ రైతు భరోసా సభలో వేలాది మంది రైతుల సాక్షిగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు. హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఒక్క డ్రోన్ ఇచ్చిన పాపాన పోలేదు.

**రూ.100 కోట్లు ఇవ్వలేరా?**

రాష్ట్రంలో పది వేలకుపైగా ఉన్న రైతు భరోసా కేంద్రాలకు ఒక్కో డ్రోన్ చొప్పున ఇచ్చినా రూ.1070 కోట్లు ఖర్చవుతుంది. అందులో 50 శాతం రాయితీ ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ.500 కోట్ల భారం పడుతుంది. రాష్ట్రం వాటాగా కనీసం రూ.100 కోట్లు ఖర్చు చేసినా డ్రోన్ ప్రాజెక్టు పట్టాలెక్కేది. అయితే జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. డ్రోన్ ప్రాజెక్టు మాత్రమే కాదు వ్యవసాయ యాంత్రీకరణ పథకాలన్నింటినీ జగన్ రెడ్డి అటకెక్కించారు. కనీసం టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు, డ్రిప్ పరికరాలకు కూడా రాయితీ ఇవ్వడం ఆపేశారు. చిన్న, సన్నకారు రైతుల ఆదాయం పెరగాలంటే వ్యవసాయం యాంత్రీకరణ చేయాలంటూ పదేపదే చెబుతోన్న సీఎం ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదు. వ్యవసాయానికి కూలీల కొరత రావడంతో చీడపీడల నివారణకు డ్రోన్లతో రసాయనాలు పిచికారి చేస్తున్నారు. కొందరు రైతులు డ్రోన్లను ఆశ్రయించి విజయం సాధించారు. కేవలం పిచికారి పనులకే కాదు, నేలలో తేమ శాతం గుర్తించడం, పోషకాలను అంచనా వేయడం, భూసారాన్ని తెలుసు కోవడంతోపాటు, ఏఐ ఉపయోగించి డ్రోన్ల ద్వారా బహుళ సేవలు పొందుతున్నారు. కొన్ని దేశాల్లో రైతులు మరో ముందడుగు వేసి డ్రోన్ల ద్వారా మొక్కలు నాటడం, విత్తనాలు వేయడం, పంట నష్టం లెక్కించడంతోపాటు, దిగుబడులు కూడా అంచనా వేస్తున్నారు. ఆయా దేశాల్లో ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులే డ్రోన్లు తయారు చేసి తక్కువ ధరలో అందుబాటులో ఉంచుతున్నారు.

**సామర్థ్యం పెంచాలట..**

సన్న, చిన్నకారు రైతులు రూ.10 లక్షలు ఖర్చుచేసి డ్రోన్లు కొనుగోలు చేయలేకపోతున్నారు. దీంతో డ్రోన్లు వ్యవసాయరంగంలో పెద్దగా కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా డ్రోన్లతో సాగును ప్రోత్సహించాలని నిర్ణయించి పెద్ద ఎత్తున రాష్ట్రాలకు రాయితీ అందిస్తోంది. అయితే ఆయా

## ఎడిటోరియల్

రాష్ట్రాలు కూడా కొంత రాయితీ అందించాల్సి ఉంది. ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపకపోవడంతో డ్రోన్ ప్రాజెక్టు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రస్తుతం దేశంలో అందుబాటులో ఉన్న డ్రోన్ల సామర్థ్యం తక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. అవి గాల్లో కేవలం 15 నిమిషాలు మాత్రమే ఎగరగలుగుతున్నాయి. వాటి ట్యాంకర్ సామర్థ్యం కూడా కేవలం 8 లీటర్లు మాత్రమే. దీంతో ఒక్కో డ్రోన్ రెండున్నర ఎకరాల్లో పిచికారి చేయగలదు. తరవాత కిందికి దించి మరలా రసాయనాలు నింపాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారు. వీటి విలువ సగటున ఒక్కోటి రూ.10 లక్షలుగా నిర్ణయించారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో అత్యధిక సామర్థ్యం ఉండే, ఎక్కువ సమయం ఎగిరే డ్రోన్లను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రతిపాదన పెట్టారు. సామర్థ్యం ఎక్కువగా ఉండే డ్రోన్ల ఖరీదు ఒక్కోటి కనీసం రూ.20 లక్షల ఉంటుందని అంచనా వేశారు. ఎక్కువ మొత్తం పెట్టి కొనుగోలు చేసినా ప్రభుత్వ రాయితీ మాత్రం పెరగదు. కనీసం రూ.15 లక్షలు రైతులు చెల్లించాల్సి ఉంటుంది. అంత మొత్తం చెల్లించే సామర్థ్యం ఎంత మంది రైతులకు ఉంటుంది. ఇలాంటి కారణాలను చూపించి డ్రోన్ ప్రాజెక్టును పక్కన పడేసినట్లున్నారు.

ఒక్క డ్రోన్ కూడా ఇవ్వలేదు

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 10778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి ఒక్కో డ్రోన్ ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. తొలి విడతగా డిసెంబరు 2023 నాటికి 2 వేల డ్రోన్లు అందిస్తామని చెప్పారు. ఆసక్తి చూపిన 200 మంది రైతులకు గుంటూరు జిల్లా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇప్పించారు. ఆ తరవాత ప్రాజెక్టు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఒక్కో డ్రోన్ విలువ రూ.10 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో సగం రైతు పెట్టుకుంటే మిగతా సగం ప్రభుత్వం రాయితీగా అందిస్తుంది. అంటే ప్రభుత్వం వాటా రూ.5 లక్షలు. రైతు ఉత్పత్తి సంస్థలు, సామాజిక అద్దె యంత్ర కేంద్రాలు, గ్రామీణ పారిశ్రామికవేత్తలకు మొత్తం డ్రోన్ వ్యయంలో రూ.4 లక్షలు రాయితీగా ఇచ్చేందుకు కేంద్రమే ముందుకొచ్చింది. అంటే అలాంటి వారికి రాష్ట్రం డ్రోన్ కు రూ.లక్ష పెడితే సరిపోతుంది. అదే మహిళలకైతే మొత్తం రాయితీ కేంద్రమే భరిస్తుంది. అక్కడ రాష్ట్రం రూపాయి కూడా చెల్లించాల్సిన పని లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కొంత బడ్జెట్ కేటాయించి ఉంటే ప్రాజెక్టు ముందుకు సాగేది. అయితే ప్రభుత్వం రైతులపై శ్రద్ధ పెట్టకపోవడంతో సీఎం హామీలు గాల్లో ఎగిరాయి కానీ డ్రోన్లు మాత్రం కనిపించలేదు.

# సమష్టి కృషితో నేరాలు తగ్గుముఖం

- ఎస్పీ సిద్ధార్థ కౌశల్

**పులివెందుల, డిసెంబర్ 30 :** పోలీసుల సమిష్టి కృషితో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ వెల్లడించారు. 2023 క్రైమ్ రౌండ్అప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం సాధ్యమైందన్నారు. పోలీసింగ్ లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024 లో మరింత మెరుగైన పోలీసింగ్‌తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తామని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2023లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించిందన్నారు.. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతమయ్యారని వెల్లడించారు. పూర్తి వివరాలిలావున్నాయి

**గణనీయంగా నేరాలు తగ్గుదల :**

విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పి.డి యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం, గంజాయిపైన కట్టడి వాళ్ళ నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్.పి తెలియచేశారు.

**శరీర ఘాత నేరాలలో 29 శాతం తగ్గుదల :**

శరీర ఘాత నేరాలలో (బాడిలి అఫెన్సెస్)లో గణనీయమైన తగ్గుదల నమోదయింది. గత ఏడాది 951 కేసులు నమోదు కాగా 2023 లో 681 కేసులు నమోదయ్యి 29 శాతం తగ్గుదల నమోదయింది.

**ప్రాపర్టీ నేరాల కేసుల్లో 26 శాతం తగ్గుదల :**

2022 సం.లో మొత్తం 407 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 303 కేసులు నమోదై 26 శాతం తగ్గుదల నమోదయింది. ఇందులో రాత్రి దొంగతనాలకు సంబంధించి గత ఏడాది 124 నమోదు కాగా, 2023లో 78 కేసులు నమోదయి 37 శాతం తగ్గుదల నమోదైంది. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2022లో 252 కేసులు, 2023లో 195కు అనగా 23 శాతం తగ్గాయి.

**క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా, కోడి పందేలపై ముమ్మర దాడులు :**

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి దాడులు నిర్వహించి 943 కేసులు నమోదు చేసి 4453 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. వారి నుండి రూ. 1,70,80,792 స్వాధీనం చేసుకున్నారు.

**ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం :**

జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి 13 కేసులు నమోదు చేసి 72 మందిని అరెస్టు చేశారు. 4,260 కిలోల బరువున్న 194 దుంగలను, 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**గంజాయి విక్రయాలపై ముమ్మర దాడులు :**

గంజాయి విక్రయాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి 26 కేసులు నమోదు చేసి 172 మందిని అరెస్టు చేశారు. 310 కిలోల గంజాయి, 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**8 మందిపై పి.డి యాక్ట్ ప్రయోగం :**


జిల్లాలో పదే పదే నేరాలకు పాల్పడుతున్న 8 మందిపై పి.డి చట్టం ప్రయోగించారు.

**అక్రమ మద్యంపై దాడులు :**

జిల్లాలో ఈ ఏడాది 545 కేసులు నమోదు చేసి 679 మందిని అరెస్టు చేశారు. 3413 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**ఎస్.సి ఎస్.టి (అత్యాచార నిరోధక చట్టం) కేసులలో 22 శాతం తగ్గుదల నమోదు**

ఎస్.సి ఎస్.టి (అత్యాచార నిరోధక చట్టం) కేసులు గత ఏడాదితో పోల్చితే 22 శాతం తగ్గాయి. 2022 సం.లో 147 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 115 కేసులు




నమోదయ్యాయి.

**రోడ్డు ప్రమాదాల్లో 30 శాతం తగ్గుదల**

జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడం, డ్రంకెన్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం వాళ్ళ రోడ్డు ప్రమాదాల్లో గత ఏడాదితో పోల్చితే 30 శాతం తగ్గుదల నమోదైంది. గత ఏడాది మొత్తం 801 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది భారీగా తగ్గి 625 కేసులు నమోదయ్యాయి. ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల్లో 2022లో 369, 2023లో 323 అనగా 12 శాతం, సాధారణ ప్రమాదాల్లో 2022 లో 432, 2023 లో 302 నమోదై 30 శాతం తగ్గుదల నమోదయింది. రోడ్డు ప్రమాదాల్లో 2022 లో 403 మంది మరణించగా, ఈ ఏడాది 367 మంది మరణించారు. 9 శాతం తగ్గుదల నమోదైంది. 2022లో 837 మంది గాయపడగా, ఈ ఏడాది 722 మంది గాయపడ్డారు. 14 శాతం తగ్గుదల నమోదైంది.

**ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ :**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎం.వి చట్టం ప్రకారం 1,64,803 కేసులు నమోదు చేసి రూ. 4,06,54,135 జరిమానా విధించడం జరిగింది.

**డ్రంకెన్ డ్రైవ్ కేసులు :**

డ్రంకెన్ డ్రైవ్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 1540 కేసులు నమోదు చేసి 1540 మందిని అరెస్ట్ చేసారు. డేంజరస్ డ్రైవింగ్ చేస్తున్న 545 మందిపై 545 కేసులు నమోదు చేయడం జరిగింది.

**కిడ్నాప్ కేసుల్లో 36 శాతం తగ్గుదల :**

2022 లో 25 కిడ్నాప్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 16 కేసులు నమోదై 36 శాతం తగ్గుదల నమోదయింది.

**మహిళలపై నేరాలు**

మహిళలపై నేరాలకు సంబంధించి 2022లో 732 నమోదు కాగా, 2023 లో 689 కేసులు నమోదై 6 శాతం తగ్గుదల నమోదయింది. ఇందులో వరకట్న హత్యలు గత ఏడాది 4 కేసులు, నమోదు కాగా ఈ ఏడాది ఒక్క కేసు మాత్రమే నమోదయి 75 శాతం తగ్గుదల నమోదయింది. వరకట్న వేధింపుల మరణాలు గత ఏడాది 7 కేసులు, ఈ ఏడాది 4 కేసులు నమోదై 42 శాతం తగ్గాయి. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులకు సంబంధించి గత ఏడాది 15, ఈ ఏడాది 12 నమోదయ్యాయి. 20 శాతం తగ్గాయి. మహిళల కిడ్నాప్ కు సంబంధించి 2022 లో 16, 2023 లో 9 నమోదయ్యాయి. 43 శాతం తగ్గాయి. మహిళలపై దౌర్జన్యం కేసుల్లో 2022 లో 251 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 175 కేసులు నమోదయ్యాయి. 29 శాతం తగ్గుదల నమోదైంది. అత్యాచార యత్నం కేసులు 2022లో 8, 2023లో 8 నమోదయ్యాయి.

**సైబర్ నేరాలు :**

సైబర్ నేరాలకు సంబంధించి గత ఏడాది 83 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 71 కేసులు నమోదై 14శాతం తగ్గుదల నమోదయింది.

**హత్య కేసులు :**

2022 లో 51 హత్య కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 49 నమోదయ్యాయి. 4 శాతం తగ్గుదల నమోదయింది.

**హత్యాయత్నం కేసుల్లో 20 శాతం తగ్గుదల నమోదు :**

హత్యాయత్నం కేసుల్లో 2022 లో 102, ఈ ఏడాది 82 నమోదై 20 శాతం తగ్గాయి.

**అత్యాచార కేసుల్లో 22 శాతం తగ్గుదల :**

2022లో 50 అత్యాచార కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 39 నమోదై 22 శాతం తగ్గాయి.

**సింపుల్ హర్ట్స్ (గాయం కలుగచేయడం) కేసుల్లో 33 శాతం తగ్గుదల :**

సింపుల్ హర్ట్స్ (గాయం కలుగచేయడం) కేసుల్లో 2022 లో 700 నమోదు కాగా, ఈ ఏడాది 465 నమోదై 33 శాతం తగ్గుదల నమోదయింది.

**చీటింగ్ కేసులు :**

చీటింగ్ కేసులు 2022లో 218 నమోదు కాగా, ఈ ఏడాది 317 నమోదయ్యాయి.

**మిస్సింగ్ కేసులు :**

2022లో 582 కేసులు నమోదు కాగా 526 మందిని ఆచూకీ కనుగొని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఏడాది 562 కేసులు నమోదు కాగా 512 మంది ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.

**ఫాస్ట్ ట్రాక్ కేసులు :**

కోర్ట్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు తో ఫాస్ట్ ట్రాక్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కేసుల విచారణ త్వరితగతిన జరిగి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేస్తున్నారు. మొత్తం 550 కేసులను ఫాస్ట్ ట్రాక్ కేసులుగా గుర్తించగా అందులో 68 కేసుల్లో నేరస్థులకు సంబంధిత కోర్టులు శిక్ష విధించాయి. కేసుల్లో నేరారోపణలు రుజువు చేసి 57 శాతం కన్విక్షన్ రేట్ సాధించడం జరిగింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన తీవ్రమైన 11 కేసుల్లో ముద్దాయిలకు కోర్టులో సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా పోలీస్ అధికారులు సమష్టిగా కృషి చేశారు.

**దర్యాప్తులో ఉన్న కేసుల విచారణ వేగవంతంతో యు.ఐ కేసుల్లో భారీగా తగ్గుదల :**

ఈ ఏడాది నమోదైన కేసులతో పాటు ప్రారంభంలో ఉన్న కేసులు మొత్తం 8189 కేసులు ఉండగా, గణనీయంగా తగ్గించి ప్రస్తుతం వాటి సంఖ్య 1894 కేసులుగా ఉన్నాయి.

**లోక్ అదాలత్ :**

2022లో 14344 కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించగా, ఈ ఏడాది దాదాపు రెట్టింపు కేసులను అనగా 27,764 కేసులను పరిష్కరించారు.

# ఆట మొదలైంది.. గెలుపు వైసీపీదే



- ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే గెలవాలి
- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల్లో వెలుగులు నింపిన వ్యక్తి సీఎం
- సాధికారిక బస్సు యాత్రలో మంత్రులు ఎమ్మెల్యేలు

**నంద్యాల, డిసెంబర్ 30 :** ఎన్నికల ఆట మొదలైందని, కొంత మంది కలసి కట్టుకొని సీఎం జగన్‌పై దాడికి పాల్పడుతున్నారని, ఎంతమంది పచ్చ మీడియా ద్వారా వచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఇప్పటికే ప్రజలు వైసీపీని గెలిపించాలని నిర్ణయించుకున్నారని నంద్యాలలోప్రస్తుత ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డిని గెలిపించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మంత్రులు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు సభ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర రెడ్డి అధ్యక్షతన సాధికారిక సభను ప్రారంభించారు. సాధికారిక బస్సు యాత్ర దిగ్విజయంగా జరిగింది. వేలాది మంది ప్రజలు అభిమానులు పాల్గొన్నరు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డితో పాటు మైనారిటీ శాఖ డిప్యూటీ మంత్రి అంజాద్ భాష, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, మరొక డిప్యూటీ మంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష,మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాభూబున్నిసా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రెడ్డి తో పాటు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ఉన్న వైసిపి పార్టీ అభ్యర్థులు గెలవాలని అందుకు ప్రతి ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ప్రజలు ఓట్లు వేయాలని కోరారు. నంద్యాల నియోజకవర్గంలో శిల్పా అంటే ఒక బ్రాండ్ అని, 1500 కోట్ల రూపాయలతో నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. మన చిరకాల వాంచైన జిల్లాను నంద్యాల జిల్లాగా ఏర్పాటు చేయటం, 500 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయటం, రింగురోడ్డు ఏర్పాటు చేయటంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జగన్ సభలో మాట్లాడుతూ మీ బిడ్డను మరి ఒకసారి ఆశీర్వదించండి మీకు న్యాయం జరిగింటేనే మీకు అభివృద్ధి జరిగింటేనే నన్ను గెలిపించండి అని పేర్కొంటున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పనిచేశాడు. ఏనాడైనా ఎస్సీ ఎస్టీ మైనార్టీలను పట్టించుకున్న పాపాన్న పోలేదని ఆరోపించారు. నంద్యాలలో మైనార్టీ నాయకులను హింసించిన సంఘటన మర్చిపోలేదన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కోసం ఏర్పాటు చేసిన ఈ సాధికారత బస్సు యాత్రను అన్ని నియోజకవర్గాల్లో జయప్రదంగా జరిగిందన్నారు. ఏనాడైనా రాష్ట్రంలో బీసీ ఎస్సీల పట్ల చంద్రబాబు నాయుడు కఠిన వైఖరి అవలంబించాడని పేర్కొన్నారు. పచ్చ పత్రికలు అయిన ఈనాడు టీవీ 5 ఆంధ్రజ్యోతి ఏబీఎన్ పత్రికలు నమ్మవద్దని తెలిపారు.వచ్చి 2024 ఎన్నికల్లో వైసీపీని ఘనవిజయం సాధించేందుకు మీరందరూ కృషి చేయాలని కోరారు.

(మొదటిపేజీ తరువాయి)

## జనవరి 22 కోసం ప్రపంచం ఎదురు చూస్తుంది

అమృత్ భారత్, ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపారు. అక్కడి నుంచి నేరుగా విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని.. మహర్షి వాల్మీకి ఎయిర్‌పోర్టును ప్రారంభించారు. దీంతో పాటు రూ. 15,700కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

**అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లోని అయోద్యలో అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ స్టేషన్ లో 240 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేయబడిన మూడు అంతస్తుల ఆధునిక రైల్వే స్టేషన్ భవనంలో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుడ్ ప్లాజాలు, పూజ అవసరాల కోసం దుకాణాలు, క్లోక్ రూమ్‌లు, పిల్లల సంరక్షణ గదులు, వెయిటింగ్ హాల్స్ వంటి అన్ని ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రారంభం అనంతరం ప్రధాని మోడీ రైల్వే స్టేషన్‌లో రిగిరి పరిక్షించారు. ఆ తర్వాత రెండు కొత్త అమృత్ భారత్ రైళ్లు, ఆరు కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు.

## హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోంది

భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైకాపాను గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని అనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఉత్సాహాన్ని చూస్తున్నా. 35 ఏళ్లలో చేసిన అభివృద్ధి కంటే రాబోయే రోజుల్లో కుప్పం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా. గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేస్తాం. లక్ష మెజారిటీ ఇచ్చి కుప్పం స్థాయిని మరోసారి చాటిచెప్పండి. రాష్ట్రం కోసం యువత ముందుకు రావాలి. వైసీపీ నేతలు హద్దుమీరి అరాచకాలు చేశారు. సైకోతో పోరాడాల్సి రావడం బాధాకరం. రాష్ట్ర ప్రజల కోసం సైకోతో పోరాడతా" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**గొర్రెల కాపరులు చనిపోతే రూ.10లక్షల బీమా..**

సంస్కృతిని గుర్తు పెట్టుకొని భవిష్యత్ కోసం ముందు కెళ్లాలని టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. కురబ వర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. "ఐటీ రంగంలో కురబ వర్గానికి చెందిన వారు చాలా మంది స్థిరపడ్డారు. కురబలను ఆర్థికంగా పైకి తీసు కొచ్చే బాధ్యత మాది. గొర్రెల కాపరులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు బీమా ఇస్తాం. ఎప్పుడూ మన మూలాలను మరచిపోకూడదు. వైకాపా నాయకులు ఆలయ భూములను కూడా కబ్జా చేస్తున్నారు" అని విమర్శించారు.

# ఇస్తున్నది 274.. ఇవ్వబోయేది ఎంతో అయోమయం?

**- కొండపై లేబర్ యాక్టు చట్టం ఉల్లంఘన**



**అన్నవరం, డిసెంబర్ 30 :** అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానం పరిధిలో ఉన్న విభాగాలలో పనిచేస్తున్న లేబర్ కార్మికులకు లేబర్ యాక్టు అసలు అమలు చేస్తున్నారా లేదా అన్న అనుమానం కలుగుతోంది. చట్టంనకు లోబడి విధిగా పర్యవేక్షణ చేస్తూ రికార్డులను సరిపోల్చుకుని జీతాలు ఇవ్వవలిసి ఉండగా టెండర్ అనుమతి పొందిన సంస్థలు చూసీచూడనట్లు ఉండేలా ఆర్థిక ఒత్తిడి భూచీల వల్ల టెండర్ పొందిన మొత్తానికి నెలవారీగా ఇస్తున్న జీతానికి వ్యత్యాసం ఉన్నా పట్టించుకోకపోవడం ఆర్థిక ఒత్తిడే కారణమని పలువురు గార్డులు వాఖ్యానించడం అనుమానాలకు బలం చేకూరుతుంది. గార్డుల నుండి ఫిర్యాదులు వస్తే సంస్థపై చర్యలు తీసుకోకుండా ఉన్నారంటే ఫిర్యాదినకలును చెత్తబుట్టలో పడేసిఉంటారని విశ్వసిస్తున్నారు. 2020-2021లో సెక్యూరిటీ విభాగం టెండర్లు పిలవగా రోజుకు రూ. 441లు చొప్పున ఒక్కరే దక్కించుకోగా అప్పుటి ఈవో, ఛైర్మెన్, పాలకవర్గ సభ్యులు సూచనల మేరకు మాక్స్, సాయి సెక్యూరిటీ సంస్థలకు కేటాయించారు. 75 మంది గార్డుల నియమించవలసి ఉండగా అందులో 37 మంది మ్యాక్స్ కు 38 మంది సాయి సెక్యూరిటీకు కేటాయించిన విషయం విదితమే. టెండర్‌లో 441 అనుమతి పొందినా రోజుకు సెక్యూరిటీ కార్మికుడికి కేవలం 274 మాత్రమే ఇచ్చేవారు. మాక్స్ తొలి 2021 సంవత్సరంలో 8,800 నెలకు జీతంగా ఇస్తానని ప్రకటించడం తదుపరి నెలనుండి నేటి వరకు 8,300 జీతం ఇవ్వడం వివాదమైంది. మరలా 2022 - 2023 సంవత్సరం టెండర్లలో రోజుకు రూ.508లు దక్కించుకోగా అదే నిష్పత్తిలో మ్యాక్స్, ఇండియన్ సెక్యూరిటీకి సమ నిష్పత్తిలో గార్డు డ్యూటీ చేసేలా అనుయూ మతించినా మాక్స్, ఇండియన్ సెక్యూరిటీ సంస్థలు కుమ్మక్కై కార్మికుల పొట్టట కొట్టేలా 8,300 నేటికి జీతాలు ఇస్తున్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం వేతనం ఇవ్వవలసి ఉన్న ఆ నిబంధనను ఉల్లంఘించి మ్యాక్స్‌తో పాటు అనుమతించిన ఇండియన్ సెక్యూరిటీ యాజమాన్యం వారు కూడా అతి తక్కువగా జీతం ఇవ్వడం విశేషం. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం లేబర్ యాక్ట్ అమలు కాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. శుక్రవారం ఛైర్మన్ ఐ.వి రోహిత్ అధ్యక్షతన జరగిన ట్రస్టీ సమావేశంలో రూ.523.04లు టెండర్ దక్కించుకున్న మాక్స్ సంస్థకు ఆమోదం తెలిపినట్లు తెలియజేశారు. ట్రస్టీ ఆమోదం 523.04 దక్కినవారికి ప్రస్తుత వివాదాల దృష్ట్యా నెల ఒక్కంటికి 11 వేలు ఇస్తారని ఓ ట్రస్టీ సభ్యుడు "జనస్వరం"కు తెలిపారు. అలాగే వివాదంలు రాకుండా.. రానీయకుండా గతంలో సర్దుబాటుచేసినట్లుగానే మాక్స్‌తో పాటు ఇంకో సంస్థకు ఇవ్వాలి, లేకపోతే రోజుకొక ఫిర్యాదుతో డిసిఎల్ లేక ఏసీఎల్ లేబర్ కోర్టుల చుట్టూ తిరగవలిసి వస్తుందనే సెక్యూరిటీ విభాగ కిందిస్తాయి అధికారి ఒకరు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వీళ్ళ మనోగతం ఎలా ఉన్నా రెండుపర్యాయలు లోయస్ట్ టెండర్ దక్కించుకున్న వారికి ఇవ్వకుండా ముందుచూపుతో రెండు వేర్వేరు సంస్థలకు ఇచ్చారు. ఇది ఇలా ఉండగా రెండు పర్యాయాలు చట్టప్రకారం కార్మికుల పొట్టకొట్టేలా ఉల్లఘించిన మాక్స్ సంస్థకే ఇస్తారా.. లేదా రెండు పర్యాయాలు ఇచ్చినట్లుగా మాక్స్‌తో పాటు వేరే సంస్థకు సమిష్టిగా చేసుకోండని కార్మికుల నుండి ఫిర్యాదులు రానీయకుండా సెక్యూరిటీ విభాగం సర్దుబాటు చేస్తాదో.. లేదో అన్నది 2024సంవత్సరం జనవరిలో ఓ స్పష్టత వస్తుందని చెప్పవచ్చు.

## వారం రోజుల పాటు వనజంగి పర్యాటక కేంద్రం మూసివేత

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**పాడేరు, జీకే వీధి, డిసెంబర్ 30 :** జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన వనజంగి కొండ సందర్శ నను 2024 జనవరి రెండవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు వారం రోజుల పాటు మూసి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. వనజంగి పర్యాటక కేంద్రం కాలుష్యంతో నిండినందున, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, రాళ్ళు, రప్పలు తొలగింపు, పొదల తొలగింపు, రహదారి మరమ్మత్తులు తదితర కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో పర్యాటకులు గమనించి ఆయా రోజులలో వనజంగి సందర్శనకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## ఆర్థిక నేరాలపై అప్రమత్తంగా ఉండండి

**- అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దు**

**- చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్**



**చింతపల్లి, డిసెంబర్ 30 :** ఈ మధ్యకాలంలో జరుగుతున్న ఆర్థిక నేరాలపై గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి కష్టపడి సంపాదించుకున్న సొమ్మును వృధా చేసుకోవద్దని చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న ఆర్థిక నేరాలపై గిరిజన ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో బిట్కాయిన్, క్రిప్టో కరెన్సీ వంటి వివిధ రకాల పేర్ల తో తక్కువ పెట్టుబడితో అధిక మొత్తంలో సంపాదించవచ్చనే దురాలోచనను అమాయక ప్రజలలో కలిగించి, వారి వద్ద నుండి డబ్బులు గుంజుకొని అనంతరం బోర్డు తిప్పేస్తున్నారని గుర్తు చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఆర్థిక మోసగాళ్లు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి యాప్‌లను తయారు చేస్తున్నారని, వాటి ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారన్నారు. యాప్‌లను తయారు చేసి అందులో కస్టమర్ల కొరకు ప్రత్యేక వాలెట్ ను సృష్టించి అందులో లక్షల విలువ చేసే కాయిన్‌లు జమ అయినట్లుగా ఆశ చూపించి, ఆర్థిక నేరాలకు పాల్పడుతూ ఉంటారన్నారు. చైన్ సిస్టం బిజినెస్‌ను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఇటువంటి ఆర్థిక మోసాలపై గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి బిజినెస్‌ల ద్వారా నష్టపోయిన బాధితులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు.

## ప్రజావ్యతిరేక వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

**- చంద్రన్న ప్రభుత్వంలో పేదలందరికీ పక్కా ఇళ్ళు**

**- అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ పాలన**

**- పర్చూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన 23 కుటుంబాలు టీడీపీలో చేరిక**

**- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి**



**పర్చూరు, డిసెంబర్ 30 :** రానున్న టీడీపీ ప్రభుత్వం హయాంలో, కాబోయే సీఎం చంద్రన్న పాలనలో, అర్హులైన పేదలం దరికీ పక్కా ఇళ్ళు నిర్మించి, వారి గౌరవాన్ని కాపాడుతామని, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, పర్చూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన 23 కుటుంబాలు గద్దె మోజేష్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా, కృషి చేస్తానన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసే బాధ్యత తన దేనన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా, గతంలోనూ చంద్రబాబు ఆదర్శవంతమైన పాలన సాగించారని, ఇప్పుడు మరింత మెరుగైన పాలన అందిస్తారన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. నిబంధనల పేరుతో అర్హులైన అనేకమంది అర్హులకు, ప్రభుత్వ పథకాలు దూరం చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందించేలా, మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు భాగస్వాములై పనిచేయాలన్నారు. అరాచక పాలనను సాగనంపేందుకు, అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**వైసీపీ నుంచి 23 కుటుంబాలు టీడీపీలో చేరిక**

పర్చూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన 23 కుటుంబాలు, ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో, టీడీపీలో చేరారు. చేరిన వారిలో, చక్రవర్తి జీ.ప్రేమయ్య, ఠాగూర్, సన్నీ, కళ్యాణ్, సాంద్ర సురేష్, సంజ య్, సందీప్, సుజన్, జ్ఞానయ్య, సంద్ర మరియదాసు, గద్దె మనోహర్, సాంద్రా అశోక్, సతీష్ కుమార్, రాజేష్, పి.నరసయ్య, సంతోష్, బన్నీ, వెంకట్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, టీడీపీ సీనియర్ నాయకులు తంగేళ్ల మల్లికార్జు నరావు, మక్కెన శేఖర్ బాబు, రాంబాబు, మైనారిటీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రియాజ్ భాషా, టి శివా, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ ఆత్మీయ సమావేశం



**విజయవాడ, డిసెంబర్ 30 :** జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గం యువ నాయకులు దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు దోమకొండ మేరీ, 8వ డివిజన్ అధ్యక్షులు మట్ట వివేక్, 19వ డివిజన్ అధ్యక్షులు వాటాల హరిప్రసాద్, 7వ డివిజన్ ఉపాధ్యక్షులు పెళ్లూరి ఉమామహేశ్వరరావు, నగర నాయకులు మర్రిరెడ్డి రాఘవ, నగర వీర మహిళ మొగదల సుజాత రావు, సాదిరెడ్డి శ్రీను, బండి ప్రదీప్, తాడేపల్లి సాయి మోహన్, సాయి బ్రహ్మాజీ, భోగాది అనిల్, దుప్పుల రమేష్, రంగా, 7వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమానికి అకస్మికంగా తనిఖీ




**హైదరాబాద్, డిసెంబర్ 30 :** ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని మూడో రోజు కూడా విశేషంగా ప్రజల నుంచి స్పందన వస్తుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి వివిధ ఆఫీసర్లు, ప్రతినిత్యం వచ్చి తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్‌లో ఉన్న వెంకటగిరిలో పీజేఆర్ కమిటీ హాల్లో, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ శనివారం ఆకస్మికంగా వచ్చి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాట్లను చూసి సంతృప్తి చెందారు. ఇంకా ముందు కూడా అన్ని కార్యక్రమాలు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి 19 డిప్యూటీ కమిషనర్ సేవ్ ఇస్లావత్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ రాజ్కుమార్, డిఈఈ రామ చంద్ర రాజు, ఏఎంసి సయ్యద్ యలీం కమల్, రాజేందర్, ఎస్ఎఫ్ఐ సంతోష్ కుమార్ ఇంకా సిబ్బందిని కలసి వివరాలు అడిగి తెలుసుకుని ఏర్పాట్లను సమీక్షించారు.

## పోలీసుల అదుపులో కేడీ కిలాడీ



**హైదరాబాద్, డిసెంబర్ 30 :** శనివారం బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సార్ నగర్ ఏసిపి, బోరబండ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్, డిఐ భూపాల్ లతో కలిసి నిందితుడి వివరాలను మీడియాకు వెల్లడించారు. ఏసీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బోరబండలో కొంతకాలంగా ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న మణికంఠ అనే ఒక దొంగని అదుపులోకి తీసుకున్నామన్నారు. మొత్తం 207 గ్రాముల బంగారం, 5000 నగదును చోరీ చేసినట్టు పోలీసులు విచారణలో తేలింది. ఎమ్మెస్ మక్తాలో నివాసముంటు పంజాగుట్టలోని పివిఆర్‌లో బాక్స్‌లో పని చేస్తూ ఉండేవాడు. స్వస్థలం ఈస్ట్ గోదావరిలోని మల్లేపల్లి వాసి. ఆన్లైన్లో గ్యాంబ్లింగ్, ఇతర గేములు ఆడటం ద్వారా ఆర్థికంగా నష్టపోయాడు. ఉద్యోగం చేసే డబ్బులు అతనికి సరిపోయేవి కాదు. దీంతో సులభంగా డబ్బులు సంపాదించి అప్పులు తీర్చాలనే ప్లాన్ వేసుకుని కొన్ని రోజులు బోరబండలోని పలు ప్రాంతాల్లో రెక్క నిర్వహించి అనంతరం దొంగతనం చేసేవాడు. బాధితులు ఫిర్యాదు మేరకు బోరబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగించి సిసిఎస్ పోలీసులతో కలిసి మణికంఠను అరెస్టు చేసినట్లు ఏసీపీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా అతని వద్ద నుండి 54 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరు పరిచి కస్టడీలోకి తీసుకొని చేసిన మరింతగా దర్యాప్తు చేస్తామన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై భారీ ర్యాలీ



**విఆర్ పురం, డిసెంబర్ 30 :** మండలంలోని 19 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోవట్లేదని దీక్షా శిబిరం నుండి భారీ ర్యాలీగా రేఖపల్లి గ్రామ సచివాలయ సెక్రటరీ శివ ప్రసాద్ కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పూణేం సత్యనారాయణ సున్నం రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో...ద్విచక్ర వాహనం ఢీ

**- భార్యాభర్తలైన వృద్ధులకు విరిగిన కాలు, చెయి**

**- చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స**

**- మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం తరలింపు**



**చింతపల్లి డిసెంబర్ 30 :** బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం జీకే వీధి మండలం జడుమూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు సద్ద బాలయ్య, పార్వతమ్మలు చింతపల్లి నుంచి వాళ్ల సొంతూరైన జడుమూరుకి టీవీఎస్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న బాలయ్య, పార్వతమ్మలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో బాలయ్య కు కుడి కాలు, పార్వతమ్మకు కుడి చెయ్యి విరిగడంతో చూపరులు క్షతగాత్రులకు సపర్యలు చేసి 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేశారు 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వారిని హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యాధికారి గౌతమ్ తీవ్ర గాయాల పాలైన ఇరువురికి ప్రథమ చికి త్సను అందించి మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కొండ రహదారిలో రెండు కార్లు ఢీ

**స్కూటీపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్రగాయాలు**



**చింతపల్లి, డిసెంబర్ 30 :** చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి మార్గంలోని కొండ రహదారి (ఘాట్ రోడ్డు)లోని డౌనూరు ఎర్ర కొండమ్మ ఆలయ సమీప మలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు బలంగా ఢీకొని ఆ మార్గంలో స్కూటీపై ప్రయాణిస్తున్న వ్యక్తిపై పడడంతో ఆయన తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళుతున్న కారు, నర్సీపట్నం నుంచి చింతపల్లి మీదుగా ఒరిస్సా వెళ్తున్న కారు, ఎదురు ఎదురుగా ఢీ కొనడమే గాక స్కూటీపై నర్సీపట్నం నుంచి చింతపల్లి వస్తున్న వ్యక్తికి తగలడంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని నీలయ్యగా గుర్తించారు. అటుగా వెళ్తున్న ప్రయా ణికులు సంఘటనను గమనించి 108 వాహనానికి సమాచారం అందించడంతో 108 సిబ్బంది హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యం నిమిత్తం సమీపంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ప్రశంసనీయం

**- ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు**

**- పంచాయతీ సెక్రెటరీ పి.పూర్ణకుమారి**



**వేటపాలెం, డిసెంబర్ 30 :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా, ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటం ప్రశంసనీయమని, అక్కాయి పాలెం, పాపాయి పాలెం పంచాయతీల సెక్రటరీ పరణం పూర్ణకుమారి అన్నారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించి, క్రికెట్ ఇతర క్రీడా పోటీలను స్వయంగా సెక్రెటరీ పూర్ణ కుమారి పర్యవేక్షించారు. క్రికెట్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడాపోటీలను తిలకించేందుకు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సెక్రెటరీ పూర్ణకుమారితో పాటు, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది

**- సురేష్ కుమార్ సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయం**

**- సురేష్‌ను అభినందించిన ఆశ్రమ నిర్వాహకులు**

**- చీరాల మున్సిపల్ కో అప్షన్ సభ్యులు హ్యూమయూన్ కబీర్**



**వేటపాలెం, డిసెంబర్ 30 :** ఐటీసీ రిటైర్డ్ ఉద్యోగి పుప్పాల సురేష్ కుమార్ సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయమని, వారు నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, చీరాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమ యూన్ కబీర్ అన్నారు. వేటపాలెం మండలం దేశాయి పేట పరిధిలోని, ఓల్డ్ ఏజ్ హోమ్ నందు, పుప్పాల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, సోదరుడు శివరామకృష్ణ ప్రసాద్ సౌజన్యంతో, వారి తల్లిదండ్రులు స్వర్గీయ పుప్పాల చెంచమ్మ, పుప్పాల సుబ్బారావుల జ్ఞాపకార్థం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ, సురేష్ ఆశ్రమానికి అండగా, తన వంతు సామాజిక సేవలు అందిస్తూ, తన తోటి మిత్రులతో కూడా, సేవాకార్యక్రమాలు నిర్వహి స్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు కబీర్, సురేష్ కుమార్, శివరామకృష్ణ ప్రసాద్, ఇసాక్, కిషోర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస గ్రామంలో క్రిస్మస్ వేడుకలు



**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 30 :** పెదవలస పంచాయితీ వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్ క్రిస్మస్ పండగ పిలుపు మేరకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మండలం నాయకులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, హాజరైన క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వైస్ ఎంపీపీ లోత దేముడు, సర్పంచ్ పాంగి వంశీ క్రిష్ణ, మండల కన్వీనర్ క్రిష్ణ మూర్తి, నాయకులు కంకిపాటి సర్వన్న పడాల్, యం.రామారావు, గిరి ప్రసాద్, వార్డు సభ్యులు వంతల ఆనంద్, డి.రాంబాబు, గుంటా త్రినాథ్, కంకిపాటి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

